స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్

నియోజకవర్గాల పరిధిలో అంబేద్కర్ వర్ధంతి
విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులర్పించిన వివిధ పార్టీల నేతలు, పలు సంఘాల నాయకులు


ఇబ్రహీంపట్నంలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, తదితరులు

ఆమనగల్లులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న అంబేద్కర్ యువజన సంఘం నేతలు

మొయినాబాద్ : సురంగల్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న యువజన సంఘం సభ్యులు

కొత్తూరు : ఇన్ముల్‌నర్వలో..

యాచారం మండలం నల్లవెల్లిలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

మంచాల: ఆరుట్లలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వివిధ పార్టీల నాయకులు

ఇబ్రహీంపట్నంరూరల్, డిసెంబర్ 6 : అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో నిర్వహించారు. ఇబ్రహీంపట్నం చౌరస్తాలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ రంగారెడ్డిజిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డితో పాటు గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ రమణారెడ్డి, మాజీ ఎంపీపీ కృపేశ్, పార్టీ మండల అధ్యక్షుడు బుగ్గరాములుతో పాటు పలువురు నివాళులర్పించారు. అలాగే, నియోజకవర్గంలోని మంచాల, యాచారం, అబ్దుల్లాపూర్‌మెట్, ఇబ్రహీంపట్నంతో పాటు ఇబ్రహీంపట్నం, తుర్కయాంజాల్, ఆదిబట్ల, పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీల్లో పలుపార్టీల నాయకులు, అంబేద్కర్‌సంఘం నాయకులు నివాళులర్పించారు.

ఆమనగల్లు : అంబేద్కర్ అందరికీ స్ఫూర్తి ప్రదాత అని యువజన సంఘం మండల అధ్యక్షుడు వగ్గ మహేష్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతిని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వగ్గ మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ గురువయ్య, గౌరవ అధ్యక్షుడు దేవేందర్, ప్రధాన కార్యదర్శి రమేశ్, ప్రచార కార్యదర్శి అబ్దుల్ హఫీజ్, నాయకులు మల్లయ్య, సాయిలు, మైసయ్య, సుభాశ్, మల్లేశ్, అశోక్, రమేశ్, ప్రసాద్, కృష్ణ, అరుణ్, సాయి, రాజు, మల్లేశ్ ఉన్నారు.

మొయినాబాద్ : మండల కేంద్రంలో పాటు సురంగల్, హిమాయత్‌నగర్, బాకారం, కనకమామిడి, నక్కలపల్లి, తోలుకట్టా, అమ్డాపూర్, అజీజ్‌నగర్, చిలుకూరు, రెడ్డిపల్లి, మేడిపల్లి, చిన్నమంగళారం, కేతిరెడ్డిపల్లి, ఎన్కేపల్లి అప్పోజిగూడ, చందానగర్, మోత్కుపల్లి, పెద్ద మంగళారం నాగిరెడ్డిగూడ గ్రామాల్లో వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, యువజన సంఘాల నేతలు అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు రాష్ట్ర నాయకులు అనంతరెడ్డి, షబాద్ దర్శన్, ఆంజనేయులు, రావూఫ్, మహేందర్‌ముదిరాజ్, అంజయ్యగౌడ్, రాంరెడ్డి, షాబాద్ ప్రవీణ్, పరమేశ్ పాల్గొన్నారు.

కొత్తూరు : మండలంలోని ఇన్ముల్‌నర్వలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మార్పీఎస్ షాద్‌నగర్ నియోజవర్గ అధ్యక్షుడు అధ్యక్షుడు రవికుమార్ మాదిగ నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకులు పాత్లావత్ మిట్టునాయక్, బుచ్చిబాబు, ఆంజనేయులు, జంగయ్య, యాదగిరి, బాసునాయక్, కుర్రరవి, యాదయ్య, రాములు, జంగయ్య పాల్గొన్నారు.

పెద్దఅంబర్‌పేట : రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం మున్సిపాలిటీ పరిధి పసుమాముల గ్రామంలో జైభీమ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నర్సింగరావు, నాయకులు భిక్షపతి, శ్రీనివాస్, రామస్వామి, శ్రీనివాస్, రాజు, నాగేశ్వర్‌రావు, శ్రీధర్, జంగయ్య, రాకేశ్, మధు పాల్గొన్నారు.

షాబాద్‌లో ..

షాబాద్ : మండలంలోని కుమ్మరిగూడ, నాగరగూడ, సర్దార్‌నగర్, హైతాబాద్, షాబాద్ తదితర గ్రామాల్లో కుల సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుల సంఘాల, ఆయా పార్టీల నాయకులు, యువజన సంఘాల నేతలు పాల్గొన్నారు.

కడ్తాల్ : మండల కేంద్రంతోపాటు పరిధిలోని గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్‌నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, వివిధ రాజకీయ, కుల, యువజన సంఘాలకు చెందిన నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రామకృష్ణ, పీఏసీఎస్ డైరెక్టర్ సేవ్యానాయక్, మాజీ సర్పంచ్‌లు తులసీరాంనాయక్, భూనాథ్‌నాయక్, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు నర్సింహ, నాయకులు రామచంద్రయ్య, రమేశ్, రాములు, అంజి, కృష్ణ, మహేశ్, పాండు, సురేశ్, శ్రీను, జగన్, శ్రీకాంత్, భీమన్ పాల్గొన్నారు.

షాద్‌నగర్‌రూరల్ : ఫరూఖ్‌నగర్ మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, నాయకులు, యువజన సంఘాల నాయకులు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయా గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, వార్డుమెంబర్స్, అంబేద్కర్ యువజన నాయకులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమ సమాజ దార్శనికుడు అంబేద్కర్

తుర్కయాంజాల్ : మున్సిపల్ చౌరస్తాలో అబేంద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ ఐలయ్య, ఇబ్రహీంపట్నం మాదిగ జేఏసీ నాయకులు బోసుపల్లి ప్రతాప్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మంగమ్మ, తుర్కయాంజాల్ అంబేద్కర్ సంఘం నాయకులు, బీఎస్పీ మున్సిపాలిటీ అధ్యక్షుడు రమేశ్, భాజపా ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రమేశ్, సీఐటీయూ నాయకులు కిషన్, నాయకులు దర్శన్, కుమార్ కార్తిక్ పాల్గొన్నారు.

యాచారం : మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా దళితసంఘాలు, యువజన సంఘాలు, పలు రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, విద్యార్థులు అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులర్పించారు. కొత్తపల్లి, నందివనపర్తి, గున్‌గల్, తులేఖుర్దు, తాటిపర్తి, యాచారం, మేడిపల్లి, నల్లవెల్లి, మాల్ తదితర గ్రామాల్లో వర్ధంతిని నిర్వహించారు.

ఆరుట్ల గ్రామంలో..

మంచాల : మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ఎల్లేశ్, వెంకటేశ్, బుగ్గరాములు, నర్సింహ, శివ, రవి పాల్గొన్నారు.

చేవెళ్ల రూరల్ : అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేవునిఎర్రవల్లి గ్రామంలో మాజీ సర్పంచ్, బీఎస్ఎన్ఎల్ బోర్డు సభ్యుడు మాణిక్యరెడ్డి, అంబేద్కర్ సంఘం నాయకులు అరుణ్‌కుమార్, ముడిమ్యాల్ గ్రామంలో పీఏసీఎస్ చైర్మన్ గోనె ప్రతాప్‌రెడ్డి తదితరులు నివాళులర్పించారు.

ప్రతి వార్డునూ అభివృద్ధి చేస్తా

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

తుర్కయాంజాల్, డిసెంబర్ 6: మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డునూ అభివృద్ధి చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో రూ.2 కోట్ల 64 లక్షలతో సీసీరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డూ అభివృద్ధికి సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో రోడ్ల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, తుర్కయాంజాల్ మున్సిపల్ చైర్‌పర్సన్ అనురాధ, వైస్ చైర్‌పర్సన్ హరిత, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ అయిలయ్య, కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ, సునీల్, స్వాతి, శివలింగంగౌడ్, మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో తప్పులను సవరించుకోండి

పోలింగ్ బూత్‌లను పరిశీలించిన ఎంపీడీవో

మంచాల, డిసెంబర్ 6: మండల పరిధిలోని ఆరుట్ల, మంచాల గ్రామ పంచాయతీల్లోని పోలింగ్‌స్టేషన్లను మండల అభివృద్ధి అధికారి బాలశంకర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల కోసం మంచాల మండలంలోని 23గ్రామ పంచాతీల్లో జరిగే సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ బూత్‌లను పరిశీలించినట్లు చెప్పారు. మండలంలో 23గ్రామ పంచాయతీల్లో 216 వార్డుల్లో ఎన్నికలకు సంబంధించి మొత్తం ఓటర్లు 39వేల 994మంది ఉన్నారని, అందులో పురుషులు 20,337, మహిళలు 19,656, ఇతరులు ఒకరు ఉన్నట్లు చెప్పారు. గ్రామ పంచాయతీ ఓటర్లకు సంబంధించి తుది ఓటరు జాబితాను ఈనెల 17న విడుదల చేయనున్నట్లు చెప్పారు. 7నుంచి 13వరకు ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు ఉంటే సరిచేసుకోవాలని సూచించారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

ఎంఈవోకు వినతిపత్రం ఇస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

యాచారం, డిసెంబర్6: పాఠశాల విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు శుక్రవారం ఎంపీడీవో, తహసీల్దార్, ఎంఈవోలకు వినతిపత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18సంవత్సరాల నుంచి 19325మందికి పైగా ఉద్యోగులు తక్కువ వేతనంతో ఎక్కువ చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలు గుర్తించి సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు మినిమమ్ టైమ్ స్కేల్‌ను కల్పించాలని కోరారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులకు పదవీ విరమణ చేస్తున్నప్పుడు రూ.25లక్షలు చెల్లించాలన్నారు. ప్రతి ఉద్యోగికీ రూ.20లక్షల చొప్పున జీవితబీమా, రూ.10లక్షల ఆరోగ్య బీమా వర్తింపజేయాలన్నారు. పీటీఐలకు 12నెలల వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం ధర్నా చేస్తున్న ఉద్యోగుల వద్దకు వచ్చిన సీఎం రేవంత్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మీ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని, ఏడాది దాటినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులను సీఎం రేవంత్ విస్మరించినందుకు నిరసనగా 6, 7, 9 తేదీల్లో దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. 10న మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని ఆరోజు నుంచి నిరవధిక దీక్ష చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాధాకృష్ణ, మల్లేష్, రాజు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల కార్యవర్గం

కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేస్తున్న నాయకులు

కడ్తాల్, డిసెంబర్ 6: తలకొండపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం ఎమ్మార్పీఎస్ మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ సంస్థాగత నిర్మాణంలో భాగంగా, ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు కొత్త కమిటీలను నియమిస్తున్నట్లు జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ తెలిపారు. ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడిగా శ్రీను, అధికార ప్రతినిధిగా యాదయ్య, ఉపాధ్యక్షుడిగా సంజీవ, ప్రధాన కార్యదర్శిగా శరత్‌చంద్ర, కోశాధికారిగా గణేశ్, ప్రచార కార్యదర్శిగా నర్సింహ, కార్యవర్గ సభ్యుడిగా చంద్రయ్య, గౌరవ సలహాదారుడిగా శ్రీనును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జ్యోతయ్య, మాజీ ఎంపీటీసీ రమేశ్, నాయకులు కృష్ణ, యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ శ్రీకాంత్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధికుమార్, నాయకులు విజయ్, రాజు, శ్రీను, మహేశ్, నర్సింహా, యాదయ్య, సంపత్ పాల్గొన్నారు.

నేడు ఆటల పోటీలు

మాడ్గుల, డిసెంబర్6: మాడ్గుల గ్రామంలో యువతీ యువకులకు ఆటలపోటీలు శుక్రవారం నిర్వహిస్తామని మాడ్గుల జిల్లా పరిషత్ హై స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ అజయ్ రాథోడ్ ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డి, ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్, యోగా పోటీలు స్కూల్ మైదానంలో ఉదయం 11 గంటలకు ప్రారంభం అవుతాయని తెలిపారు.

చేవెళ్ల రూరల్: దేవునిఎర్రవల్లిలో ..

షాబాద్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కుల సంఘాల నాయకులు

పెద్దఅంబర్‌పేటలో జైభీమ్ యూత్ ప్రతినిధులు

ఆదర్శప్రాయుడు అంబేద్కర్

అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌టౌన్, డిసెంబర్ 6: భారత దేశ రాజ్యాంగాన్ని రచించి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు బీఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పట్టణ ముఖ్యకూడలిలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ ఆదర్శ ప్రాయుడన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, నాయకులు చెన్నయ్య, శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, బస్వం, బాల్‌రాజు, భార్గవ్‌కుమార్, శ్రీనివాస్, రాములు, మురళీ, సిద్ధార్థ, జనార్దన్, అర్జున్, జగన్, రవి పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో

పట్టణ ముఖ్యకూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు బాబయ్య, నాయకులు ప్రశాంత్, రమేశ్, భూషణ్, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

అంబేద్కర్ అడుగుజాడల్లో నడువాలి

అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

చేవెళ్ల టౌన్, డిసెంబర్ 6: అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడువాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. అదే విధంగా వేర్వేరుగా సీపీఐ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీసీ మాజీ అధ్యక్షుడు వెంకటస్వామి, మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ రాములు, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అగిరెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, డైరెక్టర్ రాములు, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

పాఠశాలకు వంట పాత్రలను అందజేస్తున్న ట్రెజరీ, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబద్ సెంటినీయల్ ప్రతినిధులు

అబ్దుల్లాపూర్‌మెట్, డిసెంబర్ 6 : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని రోటరీ క్లబ్ అధ్యక్షుడు పరాక్ష అన్నారు. మండలంలోని మజీద్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో వంట సామగ్రిలేక మధ్యాహ్న భోజన కార్మికులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న రోటరీ క్లబ్ వారు శుక్రవారం పాఠశాలలో వంటపాత్రలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. 10వ తరగతిలో 10/10 జీపీఏ సాధించిన ప్రతి ఒక్కరికీ, పాఠశాల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు రూ.10వేలు అందజేస్తామని తెలిపారు. దాత అనీల్ కొత్త ధాతృత్యాన్ని రోటరీ క్లబ్ వారు కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులు భావన, మనవడు, వైధిక్ ఆర్యా, రోటరీ క్లబ్ ప్రధానకార్యదర్శి విజయసారధి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్‌రెడ్డి, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ మహేశ్, మధ్యాహ్న భోజన కార్మికులు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు సాగాలి

షాబాద్ మండలం తాళ్లపల్లి పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంలో మాట్లాడుతున్న ఎంఈవో లక్ష్మణ్‌నాయక్

షాబాద్, డిసెంబర్ 6: దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు సాగాలని షాబాద్ ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ అన్నారు. శుక్రవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని తాళ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దివ్యాంగులు వారి తెలివితేటలు ఆధారంగా అన్ని రంగాల్లో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. సమావేశంలో కాంప్లెక్స్ హెచ్ఎం విష్ణువర్దన్‌రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంజయ్య, కృష్ణ, గోపర్దన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెండ్లి కానుక అందజేత

వధువుకు పెండ్లి కానుకను అందజేస్తున్న మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, మాజీ ఉప సర్పంచ్ శారదాపాండునాయక్

కడ్తాల్, డిసెంబర్ 6: పేద కుటుంబానికి చెందిన ఆడపడుచు వివాహానికి ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ పెండ్లి కానుకను అందజేశారు. మండల పరిధిలోని మద్దెలకుంట తండాకు చెందిన కాట్రావత్ దేవీ–దాస్యనాయక్ కుమార్తె శోభ వివాహం శుక్రవారం జరిగింది. ఈ వేడుకలో దశరథ్‌నాయక్ పాల్గొని రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ తరపున పెండ్లి కూతురుకు రూ.21వేలు, పట్టుచీర... గాన్సుమార్లతండా మాజీ ఉప సర్పంచ్ శారద పాండునాయక్ రూ.11వేలు అందజేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ గోపాల్, మాజీ సర్పంచ్ లక్ష్మీకస్యానాయక్, నాయకులు బాలకృష్ణ, పవన్‌కుమార్, మల్లేశ్, టీకులాల్, రమేశ్, సాయి, తిరుపతి, వినోద్, హర్యా పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

చోరీ ఘటన వద్ద పరిశీలిస్తున్న సీఐ శ్రీనివాస్ గౌడ్

చేవెళ్ల రూరల్, డిసెంబర్ 6 : శంకర్‌పల్లి మండల పరిధి ఎల్వెర్తి గ్రామంలోని ఓ ఇంట్లో చోరీ జరిగింది. శంకర్‌పల్లి సీఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్వెర్తి గ్రామానికి చెందిన తమ్మాలి రామ లక్ష్మయ్య కుటుంబ సభ్యులు గురువారం రాత్రి ఇంటికి తాళం వేసి దవాఖాన కోసం శంకర్‌పల్లికి వెళ్లారు. చికిత్స తర్వాత తిరిగి ఇంటికి వెళ్లగా.. తలుపులు తెరిచి ఉన్నాయి. లోపలికి వెళ్లగా, బీరువా పగలగొట్టి కనిపించింది. అందులో ఉన్న 25 తులాల వెండి గొలుసులు, నాలుగు మాసాల బంగారం, రూ.30వేలు అపహరణకు గురయ్యాయి. దీంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా... పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీఐ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్ టీం, సీసీఎస్ అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు.

ఆటో, క్యాబ్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ ఏరియా కన్వీనర్ పెంటయ్య, డ్రైవర్లు

కడ్తాల్, డిసెంబర్ 6: ఆటో, క్యాబ్ డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ ఏరియా కన్వీనర్ పెంటయ్య డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిన నేపథ్యంలో... ఆటో, క్యాబ్ డ్రైవర్ యూనియన్ నాయకులు శనివారం ఒక రోజు బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని ఆటో, టాటా ఏస్ డ్రైవర్లతో కలిసి బంద్‌కు సంబంధించిన వాల్ పోస్టర్లను పెంటయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆటో డ్రైవర్ల బతుకులు దారుణంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత బస్సులతో నష్టపోతున్న ఆటో, టాటా ఏస్, క్యాబ్ డ్రైవర్లను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. రవాణారంగ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలిపారు. ఓలా, రాపిడ్ యాప్‌లను తక్షణమే రద్దు చేయాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో కొత్త ఆటోలకు పర్మిట్, 50 ఏండ్లు నిండిన డ్రైవర్లకు వృద్ధాప్య పింఛన్ ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను జీఎస్టీలోకి తీసుకురావాలని, 2019 మోటర్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. సమావేశంలో ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు మల్లేశ్, ప్రధాన కార్యదర్శి పాండు, డ్రైవర్లు పాల్గొన్నారు.

హామీల అమల్లో ప్రభుత్వం విఫలం

ప్రతులను విడుదల చేస్తున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు హరిప్రసాద్

ఆమనగల్లు, డిసెంబర్ 6: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం చెందిందని మాజీ జడ్పీటీసీ సభ్యుడు కండె హరిప్రసాద్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఆమనగల్లు పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు మాండన్ శ్రీకాంత్ సింగ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి హరిప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు, ఏడాదిలో 66 వాగ్దానాలు నెరవేర్చుతామని అబద్దపు ప్రచారానికి తెరలేపి ఎన్నికల్లో ఓట్లు వేయించుకుని గెలిచిన తర్వాత ప్రజలకు మొండిచేయి చూపిందన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలు, నెరవేర్చని హామీల